ప్రతి గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల

సాక్షి 1-12-2020

# చైల్డ్ ఫ్రెండ్లీ లోకల్ గవర్నమెంట్‌పై శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: చైల్డ్ ఫ్రెండ్లీ లోకల్ గవర్నమెంట్‌పై జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులకు సోమవారం ఆన్‌లైన్ విధానంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఏపీహెచ్‌ఆర్‌డీఐ) ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణ తరగతుల్లో భాగంగా బాలల హక్కులు, బాలలతో పాటు 18 ఏళ్లలోపు యువతపై తల్లిదండ్రులు, సమాజం అనుసరించాల్సిన ధోరణిపై నిపుణులతో ఎంఈవోకు శిక్షణ కల్పిస్తున్నారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు విద్యాబోధనతో తల్లిదండ్రులతో వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించేలా వివిధ ఉదాహరణలతో నిపుణులు బోధిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ పరిధిలోని ఐదు డివిజన్ల నుంచి ప్రతి డివిజన్‌కు ఒక ఎంఈవోను ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నారు. జిల్లా నుంచి అనంతవరం శ్రీనివాసరావు (సత్తెనపల్లి), అబ్దుల్ ఖుద్దూస్(గుంటూరు), లక్ష్మీనారాయణ (తెనాలి), నిరంజన్ (బాపట్ల), జ్యోతి కిరణ్(నరసరావుపేట) శిక్షణ పొందుతున్నారు.